## క్లుప్తంగా

### వైఎస్ జగన్‌ను కలిసిన డాక్టర్ బొమ్మయ్య



మాజీ సీఎం జగనన్నతో డాక్టర్ బొమ్మయ్య

కంబదూరు/కళ్యాణదుర్గం: మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని వైఎస్సార్‌సీపీ డాక్టర్ల విభాగం జిల్లా అధ్యక్షుడు డాక్టర్ బొమ్మయ్య పులివెందులలో శుక్రవారం కలిశారు. బాధ్యతను సక్రమంగా నిర్వర్తిస్తూ జిల్లాలో పార్టీ బలోపేతానికి డాక్టర్ల విభాగం ఆధ్వర్యంలో బాగా పని చేయాలని మాజీ సీఎం ఆయనకు సూచించారు.

### వైఎస్ జగన్‌ను కలిసిన వెలిగొండ సర్పంచ్



ఇడుపులపాయలో అధినేత వైఎస్ జగన్‌తో వెలిగొండ సర్పంచ్ వీరాంజనేయులు

ఉరవకొండ: వెలిగొండ గ్రామ సర్పంచ్ వీరాంజనేయులు వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని గురువారం కలిశారు. వైఎస్సార్ జిల్లా ఇడుపాలయలో పార్టీ అధినేతను సర్పంచ్ వీరాంజనేయులు కలిసి పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు.

### సంధ్యారాణికి సన్మానం



సంధ్యారాణిని సన్మానిస్తున్న దృశ్యం

శెట్టూరు: వైఎస్సార్‌సీపీ అంగన్‌వాడీ విభాగం జిల్లా అధ్యక్షురాలిగా ఎన్నికైన ములకలేడు సంధ్యారాణిని పార్టీ శ్రేణులు సన్మానించారు. శుక్రవారం కళ్యాణదుర్గంలోని పార్టీ కార్యాలయంలో సమన్వయకర్త తలారి రంగయ్య ఆధ్వర్యంలో సంధారాణిని సన్మానించారు. జెడ్పీటీసీ మంజునాథ్, ఎంపీపీ సోమనాథ్‌రెడ్డి, నాయకులు ఎంఎస్ రాయుడు, తిప్పేస్వామి, ప్రతాప్, సర్పంచ్ నాగరాజు, కోఆప్షన్ సభ్యుడు మన్సూర్, శ్రీనివాసులు, రామాంజనేయులు, రాజన్న, తిమ్మప్ప, పాలయ్య, తంజిల్ బాషా పాల్గొన్నారు.

### బకాయి వెంటనే చెల్లించాలి



తహసీల్దార్ కార్యాలయం వద్ద భిక్షాటన చేస్తున్న ఏఐఎస్‌ఎఫ్ నాయకులు

రాయదుర్గం: కూటమి అధికారంలోకొచ్చిన నాటి నుంచి రీయింబర్స్‌మెంట్, వసతి దీవెన బకాయిలను సత్వరం విడుదల చేయాలని కోరుతూ ఏఐఎస్‌ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శులు హనుమంతరాయుడు, కుల్లాయిస్వామి, జిల్లా కోశాధికారి కలుగోడు ఆంజనేయులు డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద విద్యార్థులతో కలసి భిక్షాటన చేస్తూ వినూత్న రీతిలో నిరసన తెలియజేశారు. ఏఐఎస్‌ఎఫ్ నాయకులు మాట్లాడారు. కార్యక్రమంలో జిల్లా ఆఫీస్ బేరర్స్ వెంకటేశ్‌నాయక్, వంశీ, మంజునాథ, నియోజవర్గ అధ్యక్షుడు శశికుమార్, నాయకులు సచిన్, కార్తీక్, రాజు, మాంతేష్, శశి, యశ్వంత్, ఏసు పాల్గొన్నారు.

### ఘనంగా గవిమఠం పీఠాధిపతుల పుణ్యారాధన



పుణ్యారాధనలో మాట్లాడుతున్న గవిమఠం ఉత్తరాధికారి

ఉరవకొండ: ప్రసిద్ధిగాంచిన ఉరవకొండ గవిమఠం ఏడో పీఠాధిపతులు జగద్గురు కర్ణ కరిబసవ రాజేంద్ర మహాస్వాముల పుణ్యారాధన శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఉదయం గవిమఠం ఉత్తరాధికారి డాక్టర్ కరిబసవ రాజేంద్రస్వామి, ఆదోని చౌకి మఠం పీఠాధిపతులు కళ్యాణస్వామీజీ, మఠం ఏజెంట్ రాజన్నగౌడ్, మేనేజర్ రాణిల ఆధ్వర్యంలో 7వ పీఠాధిపతులకు పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఉత్తరాధికారి భక్తులను ఉద్దేశించి మాట్లాడుతూ ఏడో పీఠాధిపతుల హయాంలో ఉరవకొండలో ఎన్నో సేవా కార్యక్రమాలు జరిగాయన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో మఠం సిబ్బంది గోపి, నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు.

### ఏడుగురు పేకాటరాయుళ్ల అరెస్ట్

బొమ్మనహాళ్: దర్గాహొన్నూరు పంచాయతీలోని వన్నళ్లిలో ఏడుగురు పేకాటరాయుళ్లను అరెస్టు చేసినట్లు ఎస్‌ఐ నబీరసూల్ శుక్రవారం తెలిపారు. వారిలో హరిజన వంద్రప్ప, ఉలిగన్న, సురేష్, శివ, నాగేంద్ర, వంద్రప్ప, బోయ తిప్పయ్య ఉన్నారు. రూ.2,700, 2 బైకులు, 5 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. గౌరయ్య పరారీలో ఉన్నట్లు తెలిపారు.



ఉరవకొండలో పోరుబాట ర్యాలీ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి, పార్టీ శ్రేణులు



రాయదుర్గంలో ర్యాలీని ప్రారంభిస్తున్న మెట్టు గోవిందరెడ్డి (చిత్రంలో) వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు



కళ్యాణదుర్గంలో విద్యుత్ ఏడీ గురురాజ్‌కు వినతిపత్రం అందిస్తున్న సమన్వయకర్త తలారి రంగయ్య, పార్టీ నేతలు ఉమా, తిప్పేస్వామి, పార్టీ శ్రేణులు

- కరెంట్ చార్జీలు పెంచబోనంటూ మాట తప్పిన చంద్రబాబు
- వైఎస్సార్‌సీపీ పోరుబాటలో ఉరవకొండ నియోజకవర్గ సమన్వయకర్త వై.విశ్వ

# బాదుడుపై పోరుబాట

రాయదుర్గం/ఉరవకొండ/కళ్యాణదుర్గం: కరెంటు చార్జీల బాదుడుపై వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో రాయదుర్గం,ఉరవకొండ, కళ్యాణదుర్గం నియోజకవర్గ కేంద్రాల్లో శుక్రవారం 'పోరుబాట' చేపట్టారు. వైఎస్సార్‌సీపీ శ్రేణులు స్వచ్ఛందంగా తరలివచ్చి విద్యుత్‌శాఖ డీఈ కార్యాలయాల వద్ద నిరసనలు తెలియజేశారు. ముందుగా పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలతో కలిసి నియోజకవర్గ సమన్వయకర్తలు ర్యాలీలు నిర్వహించారు. ప్రతి చోటా కార్యక్రమాలు విజయవంతమయ్యాయి.

## ప్రజలపై బాదుడే చంద్రబాబు విజన్

ఉరవకొండ: విద్యుత్ చార్జీలను పెంచబోమని ఎన్నికల ముందు చెప్పిన చంద్రబాబు..అధికారంలోకొచ్చాక భారీగా పెంచి పేదలపై భారం మోపారని, ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పే విజన్ ఇదేనా ? అని మాజీ ఎమ్మెల్యే, పార్టీ నియోజకవర్గ నియోజకవర్గ ఇన్‌చార్జ్ వై.విశ్వేశ్వరరెడ్డి నిలదీశారు. శుక్రవారం కరెంట్ చార్జీల బాదుడుపై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పిలుపు మేరకు నియోజవర్గ కేంద్రం అయిన ఉరవకొండలో పోరుబాట పెద్ద ఎత్తున నిర్వహించారు. స్థానిక ఉరగాద్రి కళ్యాణ మంటపం నుంచి నియోజకవర్గ వ్యాప్తంగా తరలివచ్చిన పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలతో కలిసి నియోజవర్గ ఇన్‌చార్జ్ విశ్వేశ్వరరెడ్డి భారీ నిరసన ర్యాలీ చేపట్టారు. ర్యాలీ క్లాక్ టవర్ మీదుగా విద్యుత్ శాఖ డీఈ కార్యాలయం వరకు చేపట్టారు. అనంతరం విద్యుత్ శాఖ డీఈ కార్యాలయం ఎదుట జరిగిన నిరసన తెలియజేశారు. విశ్వేశ్వరరెడ్డి మాట్లాడుతూ ఎన్నికలకు ముందు తాము అధికారంలోకొస్తే కరెంట్ చార్జీలు పెంచబోమని ప్రజలను నమ్మించి, ఆరునెలల్లోనే ప్రజలపై రూ.15,500 కోట్ల భారం మోపారన్నారు. విద్యుత్ చార్జీల భారం వైఎస్సార్‌సీపీదే అంటూ కూటమి ప్రభుత్వం చెప్పడం సిగ్గుచేటన్నారు. అనంతరం ఉరవకొండ విద్యుత్ శాఖ డీఈ భాస్కర్‌కు వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని మాజీ ఎమ్మెల్యే విశ్వ, ఎంపీపీ, జెడ్పీటీసీలు అందించారు. కార్యక్రమంలో ఉరవకొండ, కూడేరు, వజ్రకరూరు, ఎంపీపీలు నరసింహులు, నారాయణరెడ్డి, దేవి భాయి, వైఎస్ ఎంపీపీ సుంకమ్మ, మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ సుశీలమ్మ, పార్టీ జిల్లా అధికార ప్రతినిధి సీవీ వీరన్న, కన్వీనర్లు బైరెడ్డి రామచంద్రారెడ్డి, సోమశేఖర్‌రెడ్డి, మచ్చన్న, మూలగిరిపల్లి ఓబన్న, నాయకులు భరత్‌రెడ్డి, జోగి వెంకటేష్, కురుబ గోవిందు, ఏసీ ఎర్రిస్వామి, బసవరాజు, ఉస్మాన్, ఆసీఫ్, విడపనకల్లు సుంకన్న, కురుబ రామచంద్ర, వడ్డే గంగాధర్, డిష్ సురేష్, ఎర్రిస్వామిరెడ్డి, నీలకంఠరెడ్డి, అక్కులప్ప, సర్పంచ్‌లు భూమా కమలమ్మ, మోనాలీసా, జగదీష్, ధనంజయ, మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు సుధీర్‌రెడ్డి, ఈడిగప్రసాద్, అంగదాల ఆంజి, కురుబ ప్రకాష్, ఓబుళమ్మ, పచ్చిరవి, కమ్మటి రామాంజినేయులు, శర్మాస్ సాధు కుళ్లాయస్వామి, జోగి భీమా, హనమంతు, ఈశ్వర్, అలిమినేని అనిల్, వశికేరిమల్లి, వడ్డే ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.



ఉరవకొండలో డీఈకి వినతిపత్రం అందిస్తున్న మాజీ ఎమ్మెల్యే విశ్వ, వైఎస్సార్‌సీపీ శ్రేణులు

## అపద్దాలకోరు చంద్రబాబు

రాయదుర్గం: ' ఏరుదాటే వరకూ మల్లన్న .. దాటాక బోడి మల్లన్న' నైజం సీఎం చంద్రబాబుది అని వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే మెట్టు గోవిందరెడ్డి అన్నారు. ఎన్నికలప్పుడు నమ్మించడం ఆ తర్వాట నట్టేట ముంచడం ఆయనకే సాధ్యమని మండిపడ్డారు. శుక్రవారం కరెంటు చార్జీలు పెంపుకు నిరసనగా, ప్రజలకు తోడుగా.. వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో తలపెట్టిన పోరుబాట నిరసన పెద్ద ఎత్తున జరిగింది. పార్టీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పిలుపుతో సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే మెట్టు గోవిందరెడ్డి ఆధ్వర్యంలో వేలాది మంది పార్టీ శ్రేణులు, రైతులు కదం తొక్కారు. జడివాన సైతం లెక్క చేయకుండా ఒక్కటిగా కదలడంతో దుర్గం రోడ్లన్నీ నిండిపోయాయి. ముందుగా పట్టణంలోని వినాయక సర్కిల్ వద్దకు చేరుకున్న మెట్టు.. వైఎస్సార్‌సీపీ రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌని ఉపేంద్రారెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ పొరాళ్ల శిల్ప, యువతనేత మెట్టు విశ్వనాథ్‌రెడ్డి, మాజీ మార్కెట్‌యార్డ్ చైర్మన్లు భోజరాజ్‌నాయక్, కోకూర్తి ఉషారాణి, వైస్ చైర్మన్ మేకల శ్రీనివాసులు, మైనార్టీ నాయకులు దిలవర్‌బాష, రహంతుల్లా, మాజీ ఎంపీపీ రాజగోపాల్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీలు నాగిరెడ్డి, హెచ్.వన్నప్ప గుమ్మఘట్ట, బొమ్మనహాళ్ మండల కన్వీనర్లు గౌని కాంతారెడ్డి, రామాంజనేయులు, ఎస్సీసెల్, బీసీసెల్ రాష్ట్ర కార్యదర్శులు గోవిందు, ఎస్టీ సిద్దప్ప, నాయకులు ఎరగుంట కేశవరెడ్డి, హంపారెడ్డి, పొరాళ్ల శివా, రాయంపల్లి రామాంజనేయులు, ఉద్దేహాళ్ రాజ్‌కుమార్, రమేష్, గొడిశెలపల్లి రవీంద్రానాథ్‌రెడ్డి, సోములాపురం సుదర్శనరెడ్డి, కేపీదొడ్డి రమేష్, బోర్‌వెల్ ఆనందరెడ్డితో పాటు ఐదు మండలాల ముఖ్యనాయకులు, కార్యకర్తలతో కలసి ర్యాలీ చేశారు. లక్ష్మీబజార్ మీదుగా కణేకల్లు రోడ్డులోని విద్యుత్‌శాఖ ఏడీఏ కార్యాలయం వరకు సాగింది.

**పథకాలన్నీ అటకెక్కించారు..**

అనంతరం మాజీ ఎమ్మెల్యే మెట్టు మాట్లాడారు. సీఎం చంద్రబాబు సూపర్‌సిక్స్ హామీలతో ప్రజలను నిండాముంచేశారన్నారు. పింఛన్లు మినహా మిగిలిన పథకాలన్నీ అటకెక్కించేశారని మండిపడ్డారు. ఎన్నికలప్పుడు ఒకలా.. ఆ తర్వాత మరోలా వ్యవహరించడం ఆయనకు వెన్నతో పెట్టిన విద్యలాంటిదన్నారు. కూటమి అధికారంలోకి వస్తే విద్యుత్ చార్జీలు పెంచబోనని హామీ ఇచ్చి, ఇప్పుడు దగా చేశారని అన్నారు. కేవలం ఏడు నెలల పాలనకే రూ.15,485.36 కోట్లు కరెంటు చార్జీలు పెంచారన్నారు. ఎస్సీ, ఎస్టీ లకు 100 యూనిట్లతోనే సరిపెట్టడం దుర్మార్గమన్నారు. 2014–19 లాగే మళ్లీ హోరమైన పాలన చూస్తున్నామన్నారు. బాబుష్యూరిటీ.. బాదుడు గ్యారెంటీ అనే మాటను రుజువు చేసుకున్నారని మండిపడ్డారు. సంపదసృష్టి అంటే సంక్షేమ పథకాల్లో కోత విధించడమా? అని ప్రశ్నించారు. అనంతరం విద్యుత్‌శాఖ ఏఈ బాలచంద్రకు పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని సమర్పించారు. కార్యక్రమంలో నాయకులు పాటిల్ వెంకటరెడ్డి, మురళీమోహన్‌రెడ్డి, వీరభద్రారెడ్డి, ప్రతాప్‌రెడ్డి, అర్చున్, ఐదు మండలాలకు చెందిన పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, కౌన్సిలర్లు, సర్పంచులు, ఎంపీటీసీలు, అనుబంధ సంఘాలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



విద్యుత్‌శాఖ ఏఈకి వినతిపత్రం అందిస్తున్న మెట్టు, (చిత్రంలో ) నాయకులు

**తడిచిన వరి ధాన్యం కొనుగోలు చేయాలి**

హెచ్ఎల్‌సీ ఆయకట్టు పరిధిలో తడిచిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలని, కుంటిసాకులు చెప్తే ఉద్యమిస్తామని మాజీ ఎమ్మెల్యే మెట్టు గోవిందరెడ్డి హెచ్చరించారు. పట్టణంలోని విద్యుత్‌శాఖ కార్యాలయం బయట ఆయన విలేకరులతో మా ట్లాడారు. సంచుల కొరత సృష్టించడం, కల్లాల్లో ఆరబోసుకున్న ధాన్యంపై నిర్లక్ష్యం చూపడం సరికాదన్నారు. బీటీప్రాజెక్ట్ పరిధిలోని ఆయకట్టు భూములకు సాగునీరు ఎప్పుడిస్తారో చెప్పాలని నిలదీశారు. డిసెంబర్ 20 నాటికి ఇవ్వాల్సిన నీరు పది రోజులు ఆలస్యమవుతున్నా.. పట్టించుకోలేదన్నారు.

**మాజీ ప్రధాని సేవలు అమోఘం :**

మాజీ ప్రధాన మంత్రి మన్మోహన్‌సింగ్ దేశానికి చేసిన సేవలు అమోఘమని మెట్టు కొనియాడారు. ఆయన సారథ్యంలోనే ఆధార్, ఉపాధి పథకం రూపకల్పన జరిగాయని, దేశ ఆర్థిక వ్యవస్థలో ఈ రెండు కీలకంగా మారడం ఆయన మేధస్సుకు నిదర్శనమన్నారు. మన్మోహన్‌సింగ్ మృతికి ప్రగాఢ సంతాపం తెలిపారు. పార్టీ శ్రేణులతో కలసి ఐదు నిమిషాల పాటు మౌనం పాటించారు.

## పేదలపై విద్యుత్ చార్జీల భారం మోపితే పోరాటాలు

- వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త డాక్టర్ తలారి రంగయ్య

కళ్యాణదుర్గం: పేదలపై భారం మోపితే నిరంతరం పోరాటాలు చేస్తామని వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త డాక్టర్ తలారి రంగయ్య హెచ్చరించారు. శుక్రవారం పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు పార్టీ రాష్ట్ర కార్యదర్శి తిప్పేస్వామి, పార్టీ సీనియర్ నేతలు మాదినేని ఉమా మహేశ్వర నాయుడు, రఘునాథ్‌రెడ్డితో కలిసి కళ్యాణదుర్గంలో విద్యుత్ ఛార్జీల పెంపును నిరసిస్తూ ఆందోళన చేపట్టారు.పార్టీ కార్యాలయం నుంచి వర్షం వస్తున్నా లేక్కచేయకుండా పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలతో కలిసి పట్టణంలోని సరోజా కాంపౌండ్, గాంధీ సర్కిల్, టీ సర్కిల్, అంబేడ్కర్ సర్కిల్ మీదుగా పెంచిన విద్యుత్ ఛార్జీలు తగ్గించాలని విద్యుత్ శాఖ డీఈఈ కార్యాలయం వరకు ర్యాలీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం కరెంటు ఛార్జీలను భారీగా పెంచడంతో గృహ వినియోగదారులు ఆ భారం మోయలేకపోతున్నారన్నారు. కరెంటు ఛార్జీలు తగ్గిస్తామని ట్రూ అప్ ఛార్జీలు ఎత్తివేస్తామని చెప్పిన చంద్రబాబు ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. మొత్తం రూ.15,485.36 కోట్ల ఛార్జీల బాదుడు దారుణమన్నారు. ప్రతి నెలా దాదాపు రూ.600 కరెంటు బిల్లు వచ్చే సాధారణ కుటుంబానికీ రూ.200కు పైగా అదనంగా బిల్లు వస్తోందన్నారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని విద్యుత్ శాఖ ఏడీ గురురాజ్‌కు అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జయం ఫణి, పార్టీ జెడ్పీటీసీలు బొమ్మన్న, మంజునాథ్, ఎంపీపీలు సోమనాథ్‌రెడ్డి, నాగరాజు, ఆంజనేయులు, భీమేష్, పార్టీ కన్వీనర్లు గోపారం శ్రీనివాసులు, సత్యనారాయణ శాస్త్రి, అడ్వొకేట్ హనుమంతరెడ్డి, కౌన్సిలర్లు సుధీర్, తిరుమల వెంకటేశులు, లక్ష్మన్న, కోఆప్షన్ సభ్యుడు మారుతి, సీనియర్ నాయకులు ములకనూరు తిమ్మరాయుడు, గోవిందు, నారాయణపురం వెంకటేశులు, సుదర్శన్‌రెడ్డి, గోళ్ల సూరి, రేవన్న, దొడగట్ట నారాయణ, యర్రంపల్లి కృష్ణమూర్తి, పరంధామ, బొమ్మయ్య, కిరీటి యాదవ్, దేవపుత్ర, రామాంజనేయులు, హనుమంతరాయుడు, బొమ్మయ్య, భీమప్ప, షేక్షావలి, రామ్మోహన్, సర్పంచులు బాబు, రామ్మూర్తి, నగేష్ నాయక్, సోమశేఖర్, హనుమంతప్ప, విజయ్, మహిళా నాయకురాలు చందన శివాజీ, ప్రియాంక, నాగలక్ష్మి, నాయకులు కిరీటి యాదవ్, నారాయణస్వామి, నీలి శంకరప్ప, దీపు, నాగరాజు, రామచంద్ర, జాకీర్, భాస్కర్‌రెడ్డి, మల్లికార్జున, చరణ్, మురళి, గోపాల్, గంగాధర్, రామిరెడ్డి, నియోజకవర్గ వ్యాప్తంగా పార్టీ శ్రేణులు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## దేశం గొప్ప ఆర్థికవేత్తను కోల్పోయింది



మాజీ ప్రధాని మన్మోహన్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే విశ్వ



వైఎస్సార్‌సీపీ వాణిజ్య, డాక్టర్స్ విభాగం జిల్లా అధ్యక్షులను సన్మానిస్తున్న తలారి రంగయ్య

ఉరవకొండ: దేశం గొప్ప ఆర్థికవేత్త, దార్శనికుడు మాజీ దేశ ప్రధాని మన్మోహన్‌సింగ్‌ను కోల్పోయిందని మాజీ ఎమ్మెల్యే, పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ వై.విశ్వేశ్వరరెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ కార్యాలయంలో మన్మోహన్ సింగ్ మృతికి పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులతో కలిసి మాజీ ఎమ్మెల్యే విశ్వ సంతాపం తెలిపారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**మన్మోహన్ సింగ్ సేవలు చిరస్మరణీయం**

కళ్యాణదుర్గం: మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమని మాజీ ఎంపీ, వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త డాక్టర్ తలారి రంగయ్య అన్నారు. శుక్రవారం వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి తిప్పేస్వామి, సీనియర్ నేత మాదినేని ఉమా మహేశ్వర నాయుడు పాల్గొన్నారు.

**కలిసి కట్టుగా పార్టీని బలోపేతం చేద్దాం**

కళ్యాణదుర్గం రూరల్: క్షేత్రస్థాయి నుంచి వైఎస్సార్‌సీపీని బలోపేతం చేద్దామని పార్టీ సమన్వయ కర్త తలారి రంగయ్య పిలుపునిచ్చారు. శుక్రవారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో వాణిజ్య జిల్లా అధ్యక్షుడు కురువ రేవణ్ణ, డాక్టర్స్ విభాగం జిల్లా అధ్యక్షుడు బొమ్మయ్య, అంగన్‌వాడీ విభాగం జిల్లా అధ్యక్షురాలు సంధ్యారాణిని సమన్వయకర్త రంగయ్య, రాష్ట్ర నేత బోయ తిప్పేస్వామి, పార్టీ నేత మాదినేని ఉమామహేశ్వరనాయుడు సన్మానించారు. మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ రఘునాథ్ రెడ్డి, మాజీ సివిల్ సప్లై డైరెక్టర్ తిమ్మరాయుడు, మున్సిపాల్ వైస్ చైర్మన్ జయంఫణీ, నారాయణపురం వెంకటేశులు, కుందిర్పి సుదర్శన్‌రెడ్డి, నాయకులు చందన శివాజీ, నాగలక్ష్మి, ప్రియాంక పాల్గొన్నారు.

### 29న శ్రీహరి కోటకు స్పెషల్ బస్సు సర్వీసులు

రాయదుర్గంటౌన్: రాయదుర్గం నుంచి శ్రీహరికోట స్పేస్ సెంటర్‌కు డిసెంబర్ 29న రాత్రి 9 గంటలకు ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్లు ఆర్టీసీ డిపో మేనేజర్ జె.శ్రీనివాసరావు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. డిసెంబర్ 30న రాత్రి 9.58 గంటలకు శ్రీహరి కోట స్పేస్ సెంటర్ నుంచి ప్రయోగించే రాకెట్ లాంచర్‌ను ప్రత్యక్షంగా వీక్షించేందుకు బస్సులు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. టికెట్ ధర సూపర్ ఎక్స్‌ప్రెస్ సర్వీసుకు ఒక్కొక్కరికి రూ.1,300, సూపర్ లగ్జరీ సర్వీసుకు రూ.1,800 రానుపోనూ చార్జీ వసూలు చేయనున్నట్లు తెలిపారు. మరింత సమాచారం, సీట్ల బుకింగ్ కోసం సెల్: 9959225863, 7382863229లో సంప్రదించాలని కోరారు.

### ఆధార్ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి

వజ్రకరూరు: విద్యార్థులు, చిన్నారుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన ప్రత్యేక ఆధార్ కేంద్రాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ రవిప్రసాద్ సూచించారు. శుక్రవారం పీసీ.పెద్దప్యాపిలి గ్రామంలోని ఎంపీయూపీ పాఠశాలలో ఏర్పాటు చేసిన ప్రత్యేక ఆధార్ కేంద్రాన్ని ఎంపీడీఓ తనిఖీ చేశారు. అనంతరం గ్రామంలో 2024–25 సంవత్సరానికి సంబంధించి మంజూరయిన సీసీరోడ్ల పనులను పరిశీలించారు. అనంతరం వజ్రకరూరులోని ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ సిబ్బందితో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈఓఆర్డీ దామోదర్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

## సంక్షిప్త సమాచారం


**మొక్కుబడిగా గ్రామ రెవెన్యూ సదస్సులు**

రాయదుర్గంటౌన్: కూటమి ప్రభుత్వం 'మీ భూమి-మీ హక్కు' పేరుతో గ్రామాల్లో నిర్వహిస్తున్న రాయదుర్గం మండలంలోని 15 రెవెన్యూ గ్రామాల్లో శుక్రవారం నాటికి 12 రెవెన్యూ గ్రామాల్లో సదస్సులు జరిగాయి. అధిక శాతం రెవెన్యూ సదస్సుల్లో సబ్ డివిజన్, హద్దులు చూపాలని, రాస్తా కోసం, పట్టాదారు పాసుపుస్తకాల కోసం, దరఖాస్తు పట్టా కోసం, దరఖాస్తు పట్టా నకలు కోసం అర్జీలు అందాయి. ఇప్పటి దాకా 12 రెవెన్యూ గ్రామ సదస్సుల ద్వారా మొత్తం 136 అర్జీలను స్వీకరించినట్లు తహసీల్దార్ నాగరాజు తెలిపారు. ఇంకా మూడు రెవెన్యూ గ్రామాల్లో సదస్సులు జరగాల్సి ఉందన్నారు.

**భూసమస్యల పరిష్కారానికే రెవెన్యూ సదస్సులు**

కళ్యాణదుర్గం రూరల్: భూ సమస్యలను పరిష్కరించడానికే రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు ఆర్‌డీఓ వసంత్‌బాబు తెలిపారు. శుక్రవారం మండలంలోని కుర్లపల్లి గ్రామంలో గ్రామ రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఆర్డీఓ మాట్లాడుతూ భూ సమస్యలు, ఇతర సమస్యలు పరిష్కరించనున్నట్లు తెలిపారు. రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన అర్జీలను వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.

**బాలికల ఉజ్వల భవిష్యత్ కోసమే కిశోరి వికాసం**



కిశోర వికాస శిక్షణ కార్యక్రమంలో ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు

బెళుగుప్ప: బాలికల ఉజ్వల భవిష్యత్ కోసమే కిశోరి వికాసం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఉరవకొండ సీడీపీఓ శ్రీదేవి తెలిపారు. శుక్రవారం ఎంపీడీఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కిశోరి వికాసం అవగాహన కార్యక్రమానికి ఎంపీడీఓ లక్ష్మీనారాయణ, ఎంఈఓ మల్లారెడ్డి, ఐసీడీఎస్ ఏసీడీపీఓలు, సూపర్‌వైజర్లు పాల్గొన్నారు. తొలుత బాల్య వివాహాల రహిత జిల్లా కోసం ప్రతిజ్ఞ చేశారు.కార్యక్రమంలో వైద్యాధికారి కార్తీక్‌రెడ్డి, హెల్త్ సూపర్‌వైజర్ వెంకటరమణ, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**నేడు గ్రామ రెవెన్యూ సదస్సు**

వజ్రకరూరు: మండలంలోని గూళ్యపాళ్యంలో శనివారం గ్రామ రెవెన్యూ సదస్సు ఏర్పాటు చేసినట్లు తహసీల్దార్ నయాజ్ అహమ్మద్ తెలిపా రు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు గ్రామ రెవెన్యూ సదస్సు జరుగుతుందన్నారు.

**ఎంఎంహళ్లిలో రెవెన్యూ సదస్సు**

కూడేరు: మండలంలోని ఎంఎంహళ్లిలో అధికారులు శుక్రవారం రెవెన్యూ సదస్సు నిర్వహించారు. భూ, ఇతర సమస్యలపై 10 అర్జీలు వచ్చాయి. కార్యక్రమంలో రీసర్వే డీటీ ప్రసాద్, సర్వేయర్ అయేషా సిద్ధిక్, వీర్వో లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**నేడు కిశోర వికాసంపై శిక్షణ**

వజ్రకరూరు: స్థానిక మినీ కళ్యాణ మండపంలో కిశోర వికాసంపై శనివారం శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు ఐసీడీఎస్ సూపర్‌వైజర్ పద్మావతి తెలిపారు. శుక్రవారం వజ్రకరూరులో సూపర్‌వైజర్ మాట్లాడుతూ కిశోర వికాసంపై అంగన్‌వాడీ కార్యకర్తలు,సచివాలయ మహిళా పోలీసులు, వెల్ఫేర్‌అసిస్టెంట్లకు శిక్షణ ఉంటుందన్నారు.

**ఎస్సీ,ఎస్టీల భూసమస్యలు పరిష్కరించాలి**

బెళుగుప్ప: మండలంలోని ఎస్సీ, ఎస్టీల భూ సమస్యలను పరిష్కరించాలని తహసీల్దార్ షర్మిళకు జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు సాకే హరి శుక్రవారం వినతి పత్రం అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మండల వ్యాప్తంగా ఎస్సీ, ఎస్టీల భూసమస్యలపై పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకొచ్చినా ఫలితం లేకపోయిందన్నారు. కార్యక్రమంలో జేఏసీ మండల నాయకులు దొణతిమ్మప్ప, గంగన్న, నారాయణస్వామి, పెద్దన్న, తిప్పేస్వామి, శంకర్, ప్రభాకర్, దుర్గప్ప, రామకృష్ణ పాల్గొన్నారు.

**నేడు విద్యుత్ అంతరాయం**

రాయదుర్గం: మండలంలోని ఉడేగోళం 132 కేవీ సబ్‌స్టేషన్ మరమ్మతు కారణంగా శనివారం ఉదయం 7 నుంచి 9 గంటల వరకు రాయదుర్గం, గుమ్మఘట్ట మండలాల్లోని అన్ని గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్టు ఏఈ బాలచంద్ర ఓ ప్రకటనలో తెలిపారు.

**అంబేడ్కర్‌పై అమిత్ షా వ్యాఖ్యలు సరికావు**

రాయదుర్గంటౌన్: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్‌పై కేంద్ర మంత్రి అమిత్‌షా వ్యాఖ్యలు సరికావని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు మల్లికార్జున అన్నారు. శుక్రవారం స్థానిక ఆర్‌అండ్‌బీ అతిథి గృహం వద్ద సీపీఎం నాయకులు మాట్లాడారు. ఇటీవల పార్లమెంట్ సమావేశాల్లో అమిత్‌షా రాజ్యాంగ నిర్మాత అంబేడ్కర్ పట్ల చేసిన అనుచిత వ్యాఖ్యలు రాజ్యాంగాన్ని అవమానించడమేనన్నారు. ఆయన వ్యాఖ్యలు ఉపసంహరించుకోవాలని, లేదంటే తక్షణం రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 30 దేశవ్యాప్తంగా నిరసనలు చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సీపీఎం సీనియర్ నాయకులు నాగరాజు, మధు, తిమ్మరాజు, రమేష్, శంకర్, ఆంజనేయులు, వంశీ, శివ పాల్గొన్నారు.

**జాతీయ కురాష్ పోటీలకు కేజీబీవీ విద్యార్థినులు**



కేజీబీవీ విద్యార్థినులతో ఎస్‌ఓ ఉమాదేవి, పీఈటీ

కూడేరు: స్థానిక కేజీబీవీ విద్యార్థినులు నిషా, టి.వర్షిణీ, బి.అక్షిత, బి.నవ్య శ్రీ, వై.పూజిత, బి.చందన, ఈ.లోకేశ్వరి, ఏ.రహల్య జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు ఎస్ఓ ఉమాదేవి, పీఈటీ అంజనాబాయి, ఉపాధ్యాయినులు తెలిపారు. శుక్రవారం స్థానిక కేజీబీవీలో విద్యార్థినులను వారు అభినందించారు. జనవరి 2 నుంచి 6 వరకు ఛత్తీస్‌గఢ్‌లోని రాయపూర్‌లో జరగబోవు జాతీయ స్థాయి కురాష్ పోటీలకు ఎంపికయ్యారని తెలిపారు.

**ప్రజారోగ్యంపై చలి,తుఫాన్ ప్రభావం**



శుక్రవారం పీహెచ్‌సీలో చికిత్స పొందుతున్న జ్వరపీడితులు

కూడేరు: చలి తీవ్రత, తుఫాన్ ప్రభావం ప్రజారోగ్యంపై చూపుతోంది. మండలంలో 28 గ్రామాల్లో సుమారు 40 వేల మంది వరకు జనాభా ఉంది. వారం రోజులుగా చలి తీవ్రతతోపాటు తుఫాను వల్ల చల్లటి గాలి మరింతగా వీస్తోంది. దీంతో ప్రజలు జలుబు, దగ్గు, జ్వరం, ఒళ్లు నొప్పుల బారిన పడ్డారు. వైద్యం కోసం కూడేరు పీహెచ్‌సీకి, ప్రైవేట్ క్లినిక్‌లకు వెళ్తున్నారు. పీహెచ్‌సీలో రోజుకు 100 మందికి పైగా వైద్య సేవలు పొందుతున్నారు. శుక్రవారం అధిక సంఖ్యలో వివిధ గ్రామాల నుంచి రోగులు వైద్యం కోసం వచ్చారు. మండల వైద్యాధికారి లక్ష్మీనారాయణ వైద్య సేవలందించారు.